జైలుకు బండిసంజయ్

- 14 రోజులు రిమాండ్
- అడుగడుగునా బిజెపి ఓవరాక్షన్
- ప్రశ్నాపత్రం లీకు కేసులో మరో 10 మందిపై కేసు
- ఇదంతా గేమ్ ప్లాన్.. : సిపి ఎవి రంగనాథ్
- అరెస్ట్‌పై లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం
- బిఆర్ఎస్, బిజెపిల పరస్పర ఆందోళనలు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పదో తరగతి హిందీ పరీక్షా పత్రం లీకు విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌ను ఎ1గా పోలీసులు చూపించారు. బండి సంజయ్‌ను మంగళవారం అర్ధరాత్రి కరీంనగర్‌లో అరెస్ట్ చేసి కేసులు నమోదుచేసి, బుధవారం సాయంత్రం హన్మకొండ ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం జడ్జి అనిత రాపోలు బండి సంజయ్‌కు 14 రోజులు (ఈ నెల 19వ తేదీ వరకు) రిమాండ్ విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు. అనంతరం కరీంనగర్ జైలుకు తరలించారు.

పదో తరగతి పేపర్‌ల లీక్ పక్కా ప్రణాళికలో భాగంగానే జరిగినట్టు బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలోనే.. పేపర్ల ఫొటోలు వాట్సాప్‌లో బయటికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కేసులో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను కరీంనగర్‌లో మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేసిన పోలీసులు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి వరంగల్‌కు తరలించారు. ఈ కేసులో 10 మందిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు ఒక మైనర్‌తోపాటు ఐదుగురిని అరెస్ట్ చేయగా, మరో ఐదుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరిపై 120 (బి), 420, 447, 505 (1)(బి), ఐపిసి సెక్షన్ 4(ఎ), 6 రెడ్ విత్ 8 తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్‌ప్రాక్టీసెస్) యాక్ట్ 1997, సెక్షన్ 66-డి ఐటీ యాక్ట్ 2008 సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. అరెస్టయిన వారిలో.. ఏ2.. బూర ప్రశాంత్, ఏ3.. గుండెబోయిన మహేశ్, ఏ4.. మైనర్ బాలుడు, ఏ5.. మోతం శివగణేష్, ఏ6.. పోగు సురేష్, ఏ7.. పోగు శశాంక్, ఏ8.. దూలం శ్రీకాంత్, ఏ9.. పెరుమాండ్ల శార్మిక్, ఏ10.. పోతబోయిన వసంత్ ఉన్నారని తెలిపారు.

వరంగల్ కమిషనరేట్‌లో బుధవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ రంగనాథ్ కేసు వివరాలు వెల్లడించారు. ఏ2గా ఉన్న బూర ప్రశాంత్ గతంలో హెచ్‌ఎం టీవీలో పనిచేశారని, ఇప్పుడు బిజెపికి చెందిన నమో టీవీలో ప్రతినిధిగా, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. కమలాపూర్ నుంచి పేపర్ రావడం వెనుక ఉన్న పక్కా ప్లాన్‌పై విచారణ జరుపుతున్నామన్నారు. సోమవారం సాయంత్రం బండి సంజయ్‌తో ప్రశాంత్ వాట్సాప్ కాల్‌లో మాట్లాడారన్నారు. మంగళవారం ఉదయం 11.24 గంటలకు ప్రశాంత్, సంజయ్‌కి హిందీ పేపర్‌ను వాట్సాప్‌లో పంపారని, ఆయనిచ్చిన సమాచారంతోనే ఉదయం 11.30 గంటల నుంచి 11.50 గంటల మధ్య బండి సంజయ్ మీడియాతో మాట్లాడారన్నారు. పక్కా ప్లాన్‌తోనే ఈ వ్యవహారం నడిపించారన్నారు. బండి సంజయ్‌ని కరీంనగర్‌లో ప్రివెంటివ్ కింద అరెస్టు చేసి కేసు ఇక్కడ ఉండటం వల్ల వరంగల్‌కు తీసుకొచ్చినట్టు తెలిపారు. వారెంట్, నోటీసు లేకుండా అరెస్ట్ చేయొచ్చని సెక్షన్ 41 సీఆర్‌పీసీ చెబుతుందన్నారు. పార్లమెంట్ స్పీకర్‌కు కూడా బండి సంజయ్ అరెస్ట్‌పై సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. న్యాయపరంగానే ముందుకు వెళ్తున్నామని, మాపై ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేవన్నారు. చాలా మంది కాల్‌డేటా డిలిట్ చేశారని, బండి సంజయ్ తన ఫోన్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. సంజయ్ ఫోన్ డేటా లభిస్తే మరింత సమాచారం తెలుస్తుందన్నారు. విద్యార్థుల్లో అయోమయం సృష్టించాలనే కుట్రతోనే చేసినట్టు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్లాన్ చేశారు కాబట్టే బండి సంజయ్‌ని ఏ1గా పెట్టడం జరిగిందన్నారు. ఈటల రాజేందర్‌కు కూడా మెసేజ్ పంపారని చెప్పారు. విలేకరుల సమావేశంలో సెంట్రల్ డీసీపీ అబ్దుల్ బారీ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంజయ్ అరెస్టుతో ఉద్రిక్తత పరిస్థితులు

పదో తరగతి హిందీ పేపర్ లీకేజీ కేసులో.. బండి సంజయ్‌ను కరీంనగర్‌లో అరెస్ట్ చేసి వరంగల్ కోర్టుకు తీసుకువస్తున్న క్రమంలో పలు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. బిజెపి శ్రేణులు పోలీస్‌స్టేషన్లు, మార్గమధ్యలో ధర్నాలు, అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పరస్పర ఆందోళనలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కరీంనగర్‌లో అరెస్ట్ చేసి యాదాద్రి జిల్లా బొమ్మలరామారంకు తరలించడంతో బిజెపి నాయకులు, కార్యకర్తలతో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు బుధవారం బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని లోపలికెళ్లేందుకు ప్రయత్నించారు. అయన్ను పోలీసులు అడ్డుకున్నారు.

యాదాద్రి భువనగిరి నుంచి మధ్యాహ్నం జనగామకు తరలిస్తుండగా, పెంబర్తి వద్ద బిజెపి శ్రేణులు అడ్డుకునే యత్నం చేశాయి. దాంతో పోలీసులు లాఠీఛార్జి చేసి సంజయ్‌ని పాలకుర్తికి తరలించారు. అక్కడ ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ చెకప్ చేయించి వర్ధన్నపేటకు తరలించారు. వర్ధన్నపేటకు సంజయ్‌ని తరలిస్తున్నట్టు సమాచారం రాగానే ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు రోడ్డుపై అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సంజయ్‌ని జఫర్‌గఢ్‌కు తరలించి అక్కడి నుంచి మడికొండ పీటీసీకి తరలించారు. ఈ క్రమంలో వరంగల్ కోర్టుకు బండి సంజయ్‌ని తరలిస్తున్నట్టు ప్రచారం జరగడంతో బిజెపి కార్యకర్తలు చేరుకున్నారు. వారిని ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బిజెపి నేతలు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. దీనికి ప్రతిగా అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవరెడ్డి నాయకత్వంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వరంగల్ అదాలత్‌కు సాయంత్రం బండి సంజయ్‌ని తరలిస్తుండగా, బిఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పులు, కోడిగుడ్లు విసిరి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోర్టు వద్ద భారీ బందోబస్తును నిర్వహించి సంజయ్‌ని న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు.

విద్యార్థులు, నిరుద్యోగులతో బిజెపి చెలగాటం

- కెటిఆర్ ట్వీట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్వార్థ రాజకీయాల కోసం విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో బిజెపి నేతలు చెలగాటమాడుతున్నారని మంత్రి కెటిఆర్ విమర్శించారు. పదో తరగతి ప్రశ్నపత్రాల లీక్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు తదనంతర పరిణామాల నేపథ్యంలో ఆయన ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పిచ్చోడి చేతిలో రాయి ఉంటే వచ్చి పోయేటోళ్లకే ప్రమాదం.. అదే పిచ్చోడి చేతిలో ఒక పార్టీ ఉంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదం. స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నపత్రాలు లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు" అని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కన్నుమూత

సిఎం కెసిఆర్ సంతాపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మృతి పట్ల ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడిగా, తదనంతరం ఉమ్మడి రాష్ట్రంలో మెట్‌పల్లి నుండి ఎమ్మెల్యేగా పనిచేసిన రాములు ప్రజా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారని, ఆయన సేవలను కొనియాడారు. రాములు కుటుంబ సభ్యులకు సిఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కొమ్మిరెడ్డి రాములు మృతికి రేవంత్ సంతాపం

మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మృతి పట్ల పిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాల గొంతుకు అని, ఆయన మరణించడం తీవ్ర ఆవేదనను కలిగిస్తోందని పేర్కొన్నారు.

పాలనపై పట్టు కోల్పోయిన సిఎం కెసిఆర్

- అఖిలపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జాతీయ రాజకీయాల మీద దృష్టిని కేంద్రీకరించి, సొంత రాష్ట్రంలో పరిపాలన మీద సిఎం కెసిఆర్ పట్టు కోల్పోయారని, అందుకే రాష్ట్రంలో పేపర్ల లీకేజీ అనేది ఒక ట్రెండ్‌గా మారిందని అఖిలపక్ష పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు. బుధవారం టిజెఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్రతరమవుతున్న నిరుద్యోగ సమస్య, టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజీ, పదవతరగతి పేపర్ల లీకేజీల మీద భవిష్యత్తు కార్యాచరణ గురించి సమగ్రంగా చర్చించారు. అఖిలపక్ష పార్టీలు, ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు ఒకే వేదికగా ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు. దీని కోసం "టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజీ వ్యతిరేక పోరాట కమిటీ" అనే వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా త్వరలోనే నిరుద్యోగులకు భరోసా కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో పోరాటాన్ని తీవ్రతరం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. దీనికి సంబంధించిన పూర్తి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.

గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగే విలేకరుల సమావేశంలో కమిటీ తరపున అఖిలపక్ష నాయకులు పూర్తి ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లు రవి, టిజెఎస్ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ బచావో ఫోరం కన్వీనర్ ఆకునూరి మురళి, సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు రమాదేవి, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జెవి చలపతిరావు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంపన్నులపై సంపద పన్ను విధించాలి

- ప్రజా, కార్మిక, కర్షక, కూలీల డిమాండ్లకు ఉద్యోగుల సంఘీభావం

ప్రజాశక్తి - హైదరాబాద్‌బ్యూరో

దేశంలోని అత్యంత సంపన్నులపై సంపద పన్ను విధించాలని, కార్పొరేట్లకు పన్ను పెంచి, పేదల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ వైస్ చైర్మెన్ వి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి ప్రజలపై భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఢిల్లీలో లక్షలాది శ్రమజీవులు నిర్వహించిన మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో ప్రకటించిన డిమాండ్లకు పలు ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్పొరేటీకరణ విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు, సింగరేణి, విశాఖఉక్కు, ఎన్‌టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్, పెట్రోలియం, రైల్వే, డిఫెన్స్, ఇన్సూరెన్స్, ప్రభుత్వరంగ బ్యాంకులు, హైవేలు మొదలైన ప్రజల సంపదకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు.

భానుడి భగభగ.. వడగండ్ల వాన సూచన

- నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43 డిగ్రీల ఎండ
- 17 జిల్లాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ
- పలు జిల్లాలకు వర్ష సూచన, వడగండ్లూ పడే అవకాశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఏప్రిల్ మొదటి వారంలోనే ఓవైపు భానుడు భగభగ మండిపోతున్నాడు. మరోవైపు గాలి, వడగండ్ల వానలు అన్నదాతలను కలవరపెడుతున్నాయి. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో అత్యధికంగా 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ ఏడాది ఇదే అత్యధిక ఉష్ణోగ్రత. రాష్ట్రంలో 17 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎనిమిది జిల్లాల్లో (వనపర్తి, నిజామాబాద్, ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్, వికారాబాద్, సంగారెడ్డి, నల్లగొండ, నిర్మల్) 41 డిగ్రీలకుపైన రికార్డయ్యాయి. ఆ జిల్లాలకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ (టిఎస్‌డిపిఎస్) ఆరెంజ్ హెచ్చరికను జారీచేసింది.

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అదే సమయంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల(30 నుంచి 40 కిలోమీటర్ల వేగం)తో కూడిన వడగండ్ల వాన పడే అవకాశం ఉందని హెచ్చరించింది. వర్షానికి సంబంధించి ఆరెంజ్ హెచ్చరిక జాబితాలో కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలున్నాయి. రాబోయే 48 గంటల్లో హైదరాబాద్ పరిధిలో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే సూచనలున్నాయి. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆలపల్లిలో అత్యధికంగా 3.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో 2.1 సెంటీమీటర్ల వాన పడింది.

ముదిరాజ్ కులస్తుల గ్రామబహిష్కరణ

- ఇసుక అక్రమ రవాణాతో ప్రమాదాలపై.. ప్రశ్నించినందుకు విడిసి దుశ్చర్య
- రాత్రికి రాత్రే కిరాయి ఇళ్లు ఖాళీ చేయించినట్టు వెల్లడి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పొలాలకు వెళ్లే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని.. రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నవారిని ప్రశ్నించినందుకు నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామక్కపేట్ విడిసి సుమారు 300 ముదిరాజ్ కుటుంబాలను బహిష్కరించింది. 15 రోజులుగా తమకు చాయ్ పోయడం లేదని, కిరణా సామాను ఇవ్వడం లేదని, మంచి చెడులకు వేరే కులస్తులను రానీయకుండా ఆంక్షలు విధించారని వాపోయారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం బాధిత కుటుంబీకులు మాట్లాడుతూ.. రామన్నపేట్ గ్రామంలో సుమారు ఆరు వేల జనాభా ఉండగా, వారిలో సుమారు 300 ముదిరాజ్ కుటుంబాలు ఉన్నాయన్నారు. గ్రామంలోని కప్పల వాగు నుంచి సంగేమ్ కిషన్ ఇసుకను అక్రమంగా జెసిబితో తవ్వించి టిప్పర్లు, ట్రాక్టర్లతో లోడింగ్ చేసుకొని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. రాత్రుళ్లు పెద్ద పెద్ద వెహికల్స్ ఇసుకతో నడవటం వల్ల నిద్ర పట్టడం లేదని, పొలాలు, తోటల్లో కరెంట్ మోటార్ల దగ్గరికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇసుక తరలిస్తున్న వాహనాలు తమపైకి వస్తున్నాయని తెలిపారు. ఇలాగయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనాలు ఆపి అడిగినందుకు తమపై విడిసి కక్ష కట్టినట్టు ఆరోపించారు. తమ కుటుంబాలను 15 రోజుల కిందట బహిష్కరించారని, అప్పటి నుంచి గ్రామంలోని హోటల్‌లలో తమకు చాయ్‌లు పోయడం లేదని, కిరాణా షాపుల్లో నిత్యావసర సామాను ఇవ్వటం లేదని, మటన్, చికెన్ షాపుల్లోనూ ఇదే పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి చెడులకు ఇతర కులస్తులెవ్వరినీ రానీయ్యకుండా విడిసి ఆంక్షలు విధించిందని వాపోయారు. కిరాయికి ఇతరుల ఇండ్లలో ఉన్న వారిని రాత్రికి రాత్రే ఖాళీ చేయించారని, తమ ఇళ్లల్లో ఉన్న కిరాయిదుకాణాలను సైతం తీసివేయించారని వాపోయారు. వీరి విష బీజాలు పిల్లలపై సైతం రుద్దుతున్నారని, దాంతో స్కూళ్లల్లో తమ పిల్లలతో వేరే పిల్లలు మాట్లాడటం లేదని తెలిపారు. గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, లింబాద్రి, నాగుల శేఖర్ తమపై బహిష్కరణకు ప్రధాన కారణమని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గడ్డం సంఘం ముదిరాజ్, బొమ్మ సంఘం ముదిరాజ్, ఈర్ల సంఘం ముదిరాజ్, కుంట కింది సంఘం ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

టెన్త్ జవాబు పత్రాలు మిస్సింగ్‌పై విచారణ

- పోస్టల్‌శాఖ వివరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పదవ తరగతి జవాబు పత్రాలను వాల్యుయేషన్ సెంటర్‌కు తరలిస్తుండగా, ఒక పార్సిల్‌బ్యాగ్ మిస్ అయ్యిందనీ, దీనిపై శాఖాపరమైన విచారణ జరుపుతున్నామని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ (బీడీ అండ్ మెయిల్స్) ఎన్ఎస్ఎస్ రామకృష్ణ తెలిపారు. మూడు దశాబ్దాలుగా తమ శాఖ ఈ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నదనీ, తొలిసారిగా ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఈ నెల 3న గుర్తించినట్టు తెలిపారు. ఉట్నూరు సబ్‌పోస్టాఫీసు నుంచి ఉట్నూరు బస్టాండ్‌కు జవాబు పత్రాలు రవాణా చేస్తుండగా ఈ ఘటన జరిగినట్టు గుర్తించామన్నారు. అంతర్గత విచారణ జరుగుతున్నదనీ, అదే సమయంలో టెన్త్ జవాబుపత్రాల రవాణాపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

"IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIM TRIBUNAL KURNOOL AT ADONI M.V.O.P.NO.23/2019

Between:-
Golla Veena & 4 Others ...PETITIONERS
Vs
Md.Rahamathulla & 2 others .... RESPONDENTS

TO
R1)Md. Rahamathulla s/o Md. Moinuddin Lorry Driver R/o H.No.7-3-231, Saraswathi Nagar,Bairamalguda, Ranga Reddy, Telangana Cell No. 8106141581

Please take notice that the above named Petitioners have instituted the above MVOP Petition under Section 166 (1)(c) of Motor Vehicle Act for claiming the compensation against you and two others for the death of Golla Veera Prasad who died in the motor accident which took place on 3.2.2019 near Valgonda Bus stop on Kurnool to Bellary Main Road, Aspari Mandalam. You are hereby summoned to appear before this Hon'ble Court in person or through Advocate on **17-5-2023 at 10.30 AM** to answer the said claim failing which the Petition will be heard and determined in your absence

Sri B.Hari Sarvothama Reddy
Advocate for Petitioners, Adoni.
Cell No.9849314408

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 597 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, **...Plaintiff**
A n d
Sri.Rajesh Papinwar, **...Defendant**

To
Sri.Rajesh Papinwar, S/o.Suryakanth, Aged about 40 years, Occ:Business, R/o.Flat.No.202, A-Block, 2nd Floor, Balaji Residency, Dwarakanagar, Adilabad, Telangana State-504001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,27,221-46ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff, Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

IN THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 2161 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer, **...Plaintiff**
A n d
Sri.Anil Mourya, **...Defendant**

To
Sri.Anil Mourya, S/o. M.Mangya, Aged about 29 Years, Occ: Not Know R/o.H.No.1-9-67, Julywada, Warangal, Hanamkonda, T.S-506001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,36,082-88ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff, Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్‌ప్యూట్ నెంబరు : 249/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్‌ప్యూటెంట్
వర్సెస్
G. Lakshmi Devi మరియు 6 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 7 గురికి నోటీసులు

1. G. Lakshmi Devi, W/o. G. Kista Reddy, Fresh Living Apartments, Goes Green, Flat No. 311, B-Block, Madhapur, Hyderabad.
2. V. Venkata Ramana Ravi Sankar, S/o. V. Venkata Surya Prakasham, Asst. General Manager, O/o. Divisional Engineer (Admin) Regional Telecom Training Centre, BSNL Department, Hyderabad.
3. B. Sudharshan S/o. B. Devadas, Technical Officer, 'B' O/o. Defence Research & Development Laboratory, Hyderabad.
4. G. Malathi Reddy, D/o. G. Narayana Reddy, r/o. Fresh Living Apartment Goes Green, Flat No. 311, B-Block, Madhapur, Hyderabad.
5. G. Kista Reddy S/o. G. Narasimha Reddy r/o Flat No. 311, B-Block, Fresh Living Apartment Goes Green, Madhapur, Hyderabad.
6. G. Ramdev Reddy S/o. G. Kista Reddy, Flat No. 311, B-Block, Fresh Living Apartment Goes Green, Madhapur, Hyderabad.
7. PSPR Phani Kumar, S/o. P. Venkteswarlu, O/o. Manager, Central Bank of India, Gaddiannaram, Hyderabad.

...అపొనెంట్స్

డిస్‌ప్యూట్ బకీమొత్తం రూ. 8,47,479/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్‌ప్యూట్‌లో 1 నుండి 7 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్‌ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
(In the matter of Hindu Marriage Act, 1955)
H.M.O.P.No.97/2022

Between:
కె.హరి కిషోర్‌రెడ్డి ...అర్జీదారుడు
V/s
ఎం.స్పందన ...రెస్పాండెంట్

To రెస్పాండెంట్
శ్రీమతి స్పందన ముమ్మడిరెడ్డి W/o కె.హరికిశోర్‌రెడ్డి, D/o ఎం.రమేష్‌రెడ్డి, Resident of Flat No.502, Plot No.218/A, సాయితేజ రెసిడెన్సీ, రోడ్ నెంబర్:10, విజేత సూపర్ మార్కెట్ దగ్గర, అడ్డగుట్ట సొసైటీ, ప్రగతి నగర్ రోడ్, అపోజిట్ JNTU, KPHB, హైదరాబాద్ సిటీ, తెలంగాణ స్టేట్.

రెస్పాండెంట్‌కు నోటీసులు

పై అర్జీలో అర్జీదారుడు కె.హరి కిషోర్‌రెడ్డి మీ నుంచి విడాకులు (Divorce) కోరుతూ పై కోర్టు నందు అర్జీని దాఖలు చేసియున్నారు. సదరు అర్జీను మీ హాజరు నిమిత్తము కోర్టువారు 12-04-2023 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. కావున పై తేదీన మీరు పై కోర్టు ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం 10.30 గంగలకు హాజరు అయి మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును లేని యెడల కోర్టు వారు సదరు అర్జీను మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

సి.రమేష్‌నాథ్ రెడ్డి, ఎం.ఏ, ఎం.ఎల్.,
వై.హనీఫ్ బాష,బి.కాం., ఎల్.ఎల్.బి., న్యాయవాదులు, తాడిపత్రి
జడ్.సతీష్,బి.ఏ., ఎల్.ఎల్.బి., న్యాయవాది, గుత్తి.

IN THE COURT OF THE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT :: HYDERABAD
O.S.No. **1779** of **2019**

Between:
Bachagalla Uma Rani ... Plaintiffs
AND
Smt. C. Yadamma & others ... Defendants

To
D-3) Ch. Sandhya Rani W/o Rama Rao Age 35 Occ: house Hold
D-4) Sujatha W/o Prakash Age: 32 Occ: House Hold Both are R/o. H.No. 16-11-561,Gaddiannaram, Hyderabad. ...Defendants

Please take notice that the above named Plaintiff had filed a suit for Partition and separate possession against the Defendants and the same is posted to 8-6-2023 for your appearance. Therefore, you may appear before the above named court at 10.30 am on the said date either in person or through an Advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.

// BY THE ORDER OF THE COURT//
M. LAXMAN RAO
Advocates
Plot No. 331, Road No.11, Vasavi Colony, SRK Puram
HYDERABAD – 500 035

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD
IA No. **425** OF **2022**
IN
A.S.NO. **117** OF **2017**

Between
Kalavathi ...Petitioners/Appellant
AND
Pronab Dey and another ...Respondents/Respondents

1. Pronab Dey, S/o. Late Kalipada Dey, Aged about 53 years, Occ: Gold Smith,
2. Sujata Dey, W/o Pronab Dey, Occ: Housewife

Both No.1 & 2 R/o. H.No. 21-2-280, Rikabgunj, Ghansi Bazar, Hyderabad. ...Respondents

NOTICE

Please take notice that in the above said Appeal have filed AS No. 117 of 2017 on the file of XI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD. The Petitioner/Appellant have filed interlocutory application for restoration of Appeal and that the said above IA was posted on 24.04.2023 in which No. 1 & 2 of you were arrayed as Respondents. As the Hon ble court has directed to issue the present paper publication. Therefore you may require to appear before the Hon'ble Court on 24-04-2023 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

BY ORDER OF THE HONBLE COURT
M/s.Suresh Shiv Sagar,
Advocate
Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X' Roads, Hyd.

IN THE COURT OF THE XVII ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT :: HYDERABAD
IA No. **278** of **2019**
in
O.S.No. **1779** of **2019**

Between:
Bachagalla Uma Rani ... Petitioners/Plaintiffs
AND
Smt. C. Yadamma & others ...Respondents/Defendants

To
R-3) Ch. Sandhya Rani W/o Rama Rao Age 35 Occ: house Hold
R-4) Sujatha W/o Prakash Age : 32 Occ: House Hold Both are R/o. H.No. 16-11-561, Gaddiannaram, Hyderabad. ...Respondents

Please take notice that the above named Plaintiff had filed a suit for Partition and separate possession against the Defendants along with IA for Ad-interim Injunction restraining the Respondents and the same are posted to 8-6-2023 for your appearance. Therefore, you may appear before the above named court at 10.30 am on the said date either in person or through an Advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.

// BY THE ORDER OF THE COURT//
M. LAXMAN RAO
Advocates
Plot No. 331, Road No.11, Vasavi Colony, SRK Puram
HYDERABAD – 500 035

జియో సినిమాతో సామ్‌సంగ్ జట్టు

న్యూఢిల్లీ : టాటా ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2023 సీజన్‌ను అస్వాదించడానికి జియో సినిమాతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తెలిపింది. దీంతో అన్ని సామ్‌సంగ్ టివి మోడల్స్, స్మార్ట్ మానిటర్ మోడల్స్‌పైన జియో సినిమా అప్లికేషన్‌ను డీఫాల్ట్‌గా అందించనున్నట్లు పేర్కొంది. స్టేడియం లాంటి అనుభవాన్ని వారి ఇంటిలోనే తమ టివిలతో పొందే అవకాశాన్ని తమ వినియోగదారులకి అందిస్తున్నామని సామ్‌సంగ్ ఇండియా ప్రతినిధి మోహన్‌దీప్ సింగ్ పేర్కొన్నారు.

యునో మిండా నుంచి బిఎస్6 ఇంజిన్ ఆయిల్

హైదరాబాద్ : ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ (ఒఇఎం)లకు ఆటోమోటివ్ పరిష్కారాల సరఫరాదారు యునో మిండా వరంగల్‌లోని ద్విచక్ర వాహనాల కోసం తమ బిఎస్ 6 ప్రమాణాలు కలిగిన ఆటోమోటివ్ ఇంజిన్ ఆయిల్స్‌ను విడుదల చేసినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఆటోమొబైల్ పరిశ్రమలో ఇంధన సామర్థ్యం కలిగిన ఇంజిన్ ఆయిల్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని యునో మిండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ హెడ్ శరత్ బాబు తెలిపారు.

టిఎస్‌పిఎస్‌సికు కొత్త చైర్మన్‌ను నియమించాలి : మల్లు రవి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఎస్‌పిఎస్‌సికు వెంటనే కొత్త చైర్మెన్, సభ్యులను నియమించాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీల వ్యవహారం ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పేపర్ లీకేజీపై సిట్ విచారణ కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకుల విషయంలో ప్రశాంత్, బండి సంజయ్‌తో వందల సార్లు ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలేవి?

- కేంద్రానికి షర్మిల సూటి ప్రశ్న

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ప్రకటించి నిరుద్యోగులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోసం చేసింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై కేంద్రంలోని బిజెపి సర్కార్ ఎందుకు మౌనం వహిస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది ఉద్యోగాలు ఇచ్చి ఉంటే కనీసం పది లక్షల ఉద్యోగాలు వచ్చేవి. బిఆర్ఎస్, బిజెపి దొందు దొందే?' అని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో నిరుద్యోగులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగమని ఉద్యమంలో చెప్పి కెసిఆర్ మోసం చేశారని అన్నారు. పేపర్ లీక్‌తో నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని, సిబిఐ విచారణ అంటే కెసిఆర్ ఎందుకు భయపడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడింది కేవలం వైఎస్ఆర్‌టిపినేనని, పార్టీ పెట్టక ముందే తాను 72 గంటలు దీక్ష చేశానని తెలిపారు. నిరుద్యోగుల సమస్యలపై ఈ నెల ఏడున రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్లకు వినతి పత్రం ఇవ్వాలని, ఎనిమిదిన రిలే దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తొమ్మిదిన దిష్టి బొమ్మలు దగ్ధం చేయాలని, 10న హైదరాబాద్‌లో టి-సేవ్ ఫోరం సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. 12న కాగడాల ప్రదర్శన చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

రాజకీయ క్రీడగా ప్రశ్నాపత్రం లీకేజీలు : ప్రజాపంథా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పదో తరగతి, టిఎస్‌పిఎస్‌సి పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ అంశం బిజెపి, బిఆర్ఎస్ రాజకీయ క్రీడగా మారి లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమైపోయిందని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లీకేజీలకు ప్రధాన సూత్రధారులు, పాత్రధారులు ఎవరో నిగ్గు తేల్చడానికి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

మండుటెండలో 'ఉపాధి'

- రెండు పూటలు అటెండెన్స్
- వేసవి భత్యానికి మంగళం
- గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కేంద్రం నిర్ణయం
- పనిభారంతో సొమ్మసిల్లుతున్న కూలీలు
- గతంలోలాగే కొనసాగించాలని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. మండుటెండలో సైతం రెండు పూటలా పనులు చేయాల్సిందేనని ఇప్పటికే అల్టిమేటం జారీ చేసింది. అలాగే, కొత్త సాఫ్ట్‌వేర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తేనే కూలి డబ్బులు చెల్లిస్తామని తేల్చి చెబుతోంది. వేసవి భత్యానికీ మంగళం పాడింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు.. కాగా, గతంలో లాగే ఉపాధి హామీని కొనసాగించాలని కూలీలు కోరుతున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిలాల్లో 2,65,352 జాబ్ కార్డులు ఉన్నాయి. 6,90,298 మంది కూలీలు ఉన్నారు. 5,30,294 మంది ఈ ఏడాది పనులకు వెళ్లారు. రంగారెడ్డి జిల్లాలో 1.65 లక్షల జాబ్ కార్డులు ఉండగా రెండు లక్షల మంది పనులకు వెళ్తున్నారు. వికారాబాద్ జిల్లాలో 87వేల జాబ్‌కార్డులు ఉండగా నాలుగు లక్షల మంది కూలీలు ఉన్నారు. నిర్విరామంగా కూలి పనులకు వెళ్లే వారు లక్షా 20 వేల మంది ఉన్నారు. వికారాబాద్ జిల్లాలో ఉపాధి హామీ పనులపై ఎక్కువగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గతేడాది వంద రోజుల ఉపాధి కల్పనలో రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కానీ ప్రస్తుతం ఉపాధి హామీ పనుల నిర్వహణ పూర్తిగా కేంద్రం తన ఆధీనంలోకి తీసుకుంది. రోజుకో మార్పు తీసుకొచ్చి కూలీలపై పనిభారం పెంచుతోంది. వేసవి కాలంలోనూ రెండు పూటలు పని చేయాలని, లేదంటే కూలి డబ్బులు రావంటూ ఆదేశాలు జారీ చేసింది.

వేసవి భత్యానికి మంగళం

ఎండాకాలంలో పనులు చేసే కూలీలకు వేసవి భత్యం కింద మూడు నెలల పాటు సగటున 25 శాతం వేతనం అదనంగా చెల్లించాలి. అయితే ఉపాధి పనులు పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లడంతో వేసవి భత్యం లేకుండా చేసింది. కూలీలు చేసిన పనిని కొలతలు ఆధారంగా లెక్కించి రోజుకు రూ.245 వేతనం చెల్లించాలి. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కష్టపడుతున్నా సగటు కూలి రూ.150 నుంచి రూ.190 మధ్యనే వస్తుంది. ప్రస్తుతం ఎండలు ఉండటంతో నేలలు గట్టిబారాయి. ఎంత కష్టపడినా వచ్చే డబ్బులు గిట్టుబాటు కావడం లేదని కూలీలు ఆవేదన చెందుతున్నారు.

రెండు పూటలా అటెండెన్స్

ఉపాధి పనులు వేసవి కాలంలో ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకు జరుగుతుండేవి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జాబ్ కార్డు ఉన్న కూలీల కుటుంబాల వారికి కేటాయించిన వంద రోజుల పని దినాల్లో ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విధిగా పనులకు హాజరు కావాలి. ఎంత మంది పనులకు వచ్చారనే విషయాన్ని ఉపాధి హామీ మేట్లు ఉదయం ఒకసారి, మధ్యాహ్నం మరోసారి మాస్టర్‌లో నమోదు చేయాలి. ఇప్పటికే స్థానికంగా పనులు లేక కొన్ని గ్రామాల్లోని కూలీలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. రెండు పూటలా పని విధానంతో గ్రామం నుంచి పని ప్రదేశాలకు సుమారు రెండు, మూడు కిలోమీటర్లు రెండుసార్లు తిరగలేక కూలీలు పని ప్రదేశంలోనే ఉండాల్సి వస్తుంది. ఉదయం ఉపాధి పనుల్లో ఉంటూ.. మధ్యాహ్నం నుంచి వ్యవసాయ పనులు, పశువును మేపడానికి వెళ్లేవారు. ఇప్పుడు ఆ అవకాశం ఉండదని కూలీలు వాపోతున్నారు. కేంద్రం కొత్తగా ఇచ్చిన ఈ నిబంధనలను రద్దు చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

కేంద్ర నిబంధనలు పాటిస్తున్నాం

- ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా డిఆర్‌డిఎ పిడి

ఉపాధి హామీ పనులు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో నడుస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఇక నుంచి రెండు పూటలా పని చేయాలి. అప్పుడే కూలీల ఖాతాల్లో పూర్తి వేతనం జమ అవుతుంది. భవిష్యత్తులో కూలీల సంఖ్య తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

సంక్షేమ పథకాల్లో వాటా పెంచాలి

- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో వికలాంగుల జనాభాకనుగుణంగా సంక్షేమ పథకాల వాటా పెంచాలని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వికలాంగుల జనాభాలో ఏడు రకాల వైకల్యాలు కలిగిన వారు 10.48 లక్షల మంది ఉన్నారన్నారు. ప్రస్తుతం 2016 ఆర్‌పిడి చట్టం ప్రకారం సుమారు 20 లక్షల మంది అలాంటి వారు ఉంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. వీటన్నింటికీ భిన్నంగా ఇటీవల తెలంగాణ డిసేబుల్డ్ స్టడీస్ ఇండియా రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో 43.02 లక్షల మంది (ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు) వికలాంగులు ఉన్నారని పేర్కొన్నట్టు వివరించారు. మొత్తం జనాభాలో వికలాంగుల జనాభా 12.02శాతంగా ఉందని, ఈ రకంగా చూసినప్పుడు దేశ సగటు కంటే తెలంగాణలో ఎక్కువ మంది వికలాంగులు ఉన్నారని వివరించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి వికలాంగుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలలో వాటాను 12.02 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కొన్ని తరగతుల జనాభా కంటే వికలాంగుల జనాభానే ఎక్కువగా ఉందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగుల డిమాండ్ల చుట్టూ రాజకీయ పార్టీలు తిరిగే విధంగా బలమైన ఉద్యమాలు రావాల్సిన అవసరం ఉందన్నారు.

పరిహారం ఇచ్చాకే కూల్చివేయాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పేదలకు పరిహారం ఇచ్చాకే వారి ఇళ్ల కూల్చివేతపై నిర్ణయం తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్మాల క్రిష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ నుంచి మూసారాంబాగ్ వరకున్న మూసీనది ప్రధాన డ్రైనేజీకి ఇరువైపులా రిటైయినింగ్ వాల్ కట్టే క్రమంలో పేదల ఇండ్లు కూల్చకుండా అధికారులను ఆదేశించాలని ఇది వరకే సిఎం కెసిఆర్‌తో పాటు ఉన్నతాధికారులను కోరినట్టు తెలిపారు. దీంతో ఫీవర్ హాస్పిటల్ సమీపంలో శివానంద నగర్ దగ్గర పేదల పరిస్థితి దయనీయంగా తయారైందని తెలిపారు. డ్రైనేజీకి ఇరువైపులా 12 అడుగుల స్థలంలో గోడ నిర్మిస్తున్నారని, ఇందుకోసం వందలాది ఇళ్లు కూల్చేస్తుండటంతో పేదలు నిరాశ్రయులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు.

మోడీ హఠావో... దేశ్‌కో బచావో

- అధికారంలో కొనసాగే హక్కు బిజెపికి లేదు
- 14 నుంచి దేశవ్యాప్త ప్రచారోద్యమం
- సిపిఐ జాతీయ కార్యదర్శి బినయ్‌విశ్వం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



మోడీ హఠావో... దేశ్‌కో బచావో అంటూ సిపిఐ జాతీయ కార్యదర్శి, ఎంపీ బినయ్ విశ్వం పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపికి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు. లౌకిక, ప్రజాస్వామిక, వామపక్ష పార్టీలన్నీ ఏకమై వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రమాదకరమైన విధానాలపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఈనెల 14 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ప్రచారోద్యమం చేపడుతున్నామని వివరించారు. దేశంలో అవినీతిని అరికట్టడంలో సిబిఐ బాగా పనిచేస్తుందంటూ ఇటీవల ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. సిబిఐతోపాటు ఇతర దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛనిస్తే బిజెపీ నాయకులపైనే అవినీతి కేసులు ఎక్కువగా నమోదవుతాయని ఎద్దేవా చేశారు. ఆ కేసుల్లో ప్రధాని మోడీ పేరు కూడా ఉంటుందని చెప్పారు. అదానీ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోని ప్రధాని అవినీతిపై ఎన్ని మాటలు మాట్లాడినా వృధాయేనని చెప్పారు. గుజరాత్‌కు చెందిన చిన్న వ్యాపారి అదానీ మోడీ ప్రధాని అయ్యాక ప్రపంచంలోనే కుబేరుల జాబితాలో రెండో స్థానానికి చేరారని వివరించారు. అందుకే మోడీని మోదానీ అంటున్నారని చెప్పారు. అదానీ అక్రమాలపై జెపిసితో విచారణ చేయాలని మోడీకి సవాల్ విసిరారు.

పడిపోతున్న రూపాయి విలువ : అజీజ్‌పాషా

డాలర్‌తో పోల్చినప్పుడు భారత రూపాయి విలువ పడిపోతున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా అన్నారు. ఆసియా ఖండంలోనే భారతదేశం చివరన ఉందన్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి 8.6 శాతం పడిపోయిదని వివరించారు. సింగపూర్, మలేసియా కరెన్సీ విలువ 6.4 శాతం, థాయ్‌లాండ్ కరెన్సీ 2.4 శాతమే పడిపోయిందని గుర్తు చేశారు. ఎంతో అభివృద్ధి సాధించామంటూ గొప్పలు చెప్పే మోడీ ప్రభుత్వం రూపాయి పతనంపై ఏం సమాధానం చెబుతుందంటూ ప్రశ్నించారు.

బిజెపి పాలనలో అవినీతిపరులు పెరిగారు

అంతకుముందు సిపిఐ 'ప్రజాపోరు యాత్ర' ముగింపు సందర్భంగా హనుమకొండలో బుధవారం బహిరంగ సభ నిర్వహించారు. సభలో బినోయ్ విశ్వం మాట్లాడుతూ.. దేశంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడిన అదానీ సహా కార్పొరేట్ శక్తులందరికీ మోడీ అండ ఉందన్నారు. మోడీ ప్రధాని అయ్యాకే అదానీ, అంబానీ ఆస్తులు అమాంతం పెరిగాయని, అవినీతి పరులంతా బిజెపి పాలనలోనే పెరిగిపోయారని చెప్పారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న భూ పోరాటాలు చారిత్రాత్మకమని, ఈ పోరాటంలో పేదలు విజయం సాధించడం తథ్యమని అన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వ విద్యాలయం వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందేదని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వకుంటే పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిజెపి మత రాజకీయాలు కరోనా కంటే ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మానవజాతి ఉన్నంత వరకూ కమ్యూనిస్టులు ఉంటారన్నారు.

ఎంపిగా బండి సంజయ్ అనర్హుడు

- అతడిని అనర్హుడిగా పార్లమెంట్ ప్రకటించాలి
- తెలంగాణలో అగ్గి రాజేయాలని బిజెపి యత్నం
- తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్న కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌పై అనర్హత వేటు వేయాలని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పార్లమెంట్ స్పీకర్, సెక్రెటరీలకు లేఖ రాశారు. తెలంగాణలో విద్యార్థులు, నిరుద్యోగుల్లో అయోమయం పెంచేందుకే బిజెపి పేపర్ లీకేజీలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి పాల్పడిన బూర ప్రశాంత్‌తో బండి సంజయ్ గంటల కొద్ది ఫోన్లు మాట్లాడాల్సిన అవసరం ఏమున్నదని ప్రశ్నించారు. కావాలనే పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 4.8 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అయోమయానికి గురి చేయడానికే బండి సంజయ్ కుట్రపన్నారని విమర్శించారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాలతో బిజెపి చెలగాటమాడుతోందని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ఆప్తమిత్రుడు అదానీ గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులతో రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసిన పార్లమెంట్, దాదాపు 4.8 లక్షల మంది పదవ తరగతి విద్యార్థుల ప్రాణాలతో వారి ఉజ్వల భవిష్యత్‌తో చెలగామడుతున్న కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సభ్యత్వంపై సైతం అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.



జంధ్యాల దృశ్య కావ్యం 'పడమటి సంధ్యా రాగం'

- ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు

ప్రజాశక్తి- కల్చరల్

జంధ్యాల రూపొందించి దృశ్య కావ్యం పడమటి సంధ్యా రాగం సినిమా అని ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. కళాకారులు ప్రాంత, కుల, మతాలకు అతీతులని ఆయన పేర్కొన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ శుభోదయం గ్రూప్ నిర్వహణలో అమెరికా నేపథ్యంలో నిర్మించిన చిత్రం పడమటి సంధ్యా రాగం 36 ఏళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఆ చిత్ర సహా నిర్మాత నటుడు మీర్ అబ్దుల్లా ఆయన భార్య అజీజలకు ఆదర్శ దంపతులు వంశీ శుభోదయం గ్లోబల్ అవార్డ్ ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా రేలంగి నరసింహరావు పాల్గొని అవార్డ్ బహుకరించి మాట్లాడారు. అబ్దుల్లా అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో శ్రీకృష్ణ దేవరాయలు నాటకం ప్రదర్శించి అక్కడి వారిని మెప్పించటం విశేష మన్నారు. వ్యక్తిత్వ వికాసనిపుణుడు డాక్టర్ బివి పట్టాభిరాం జంధ్యాలతో తమకున్న అనుబంధం గుర్తు చేసుకొన్నారు. అధ్యక్షత వహించిన వంశీ రామరాజు అబ్దుల్లా మానవాతావాదీ తెలుగు భాషపై పట్టు ఉన్న నటుడు అని కొనియాడారు. కళ పత్రిక సంపాదకులు రఫీ,నటులు చౌదరి ,శైలజ పాల్గొన్న సభకు డాక్టర్ సుధ స్వాగతం పలికారు. అబ్దుల్లా స్పందినా ప్రసంగంలో పడమటి సంధ్యారాగంలో అమెరిక అందాలు తెలుగు వారి సంప్రదయ కలబోత అని సహా నిర్మాత గుమ్మలూరి శాస్త్రిని దర్శకుడు జంధ్యాలను గుర్తు చేసుకొన్నారు తొలుత సుజారమణ బృందం సినీ పాటలు మధురంగా ఆలపించారు

మహిళకు ప్రాణాంతక వెంట్రిక్యులర్ ఫైబ్రిలేషన్

చికిత్స చేసిన కిమ్స్ వైద్యులు హయగ్రీవరావు

ప్రజాశక్తి - హైదరాబాద్

KIMS HOSPITALS™

అత్యంత అరుదైన గుండె సంబంధిత వ్యాధి ఉన్న 36 ఏళ్ల మహిళ ఉన్నట్టుండి కార్డియాక్ అరెస్టు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. 2017లో ఒకసారి ఇదే సమస్య రావడంతో ఆమెను ఆకస్మిక మరణం నుంచి కాపాడేందుకు అప్పట్లో వైద్యులు ఇంప్లాంటబుల్ కార్డియోవెర్టర్-డీఫిబ్రిలేటర్ (ఐసిడి) అమర్చారు. అప్పటినుంచి బాగానే ఉన్నా, ఇటీవల వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ (గుండె లయ తప్పి దానివల్ల కార్డియాక్ అరెస్టు) కావడంతో పదే పదే షాక్‌లు తగిలాయని మార్చి మొదటివారంలో తమ హాస్పిటల్‌కు తీసుకొచ్చారని కిమ్స్ హాస్పిటల్ ఓ ప్రకటనలో తెలిపింది. ఒక్కరోజులోనే ఆమెకు 30 షాక్‌లు తగిలాయి. నిజానికి ఐసిడి నుంచి తగిలే ఈ తరహా షాక్‌లు ఆమె ప్రాణాలను కాపాడాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, ప్రతి షాక్ ఆమెను తీవ్రమైన బాధకు గురిచేసింది. దీనివల్ల ఆమె గుండె బలహీనపడే ప్రమాదం ఉంది. చివరకు అది పనిచేయడం మానేస్తుంది. ఆమెకు నాలుగు వేర్వేరు రకాల ఇంజెక్షన్లను నరానికి ఇచ్చి, వెంటిలేటర్ మీద పెట్టారు. అయినా కొంచెం తక్కువ తీవ్రతతో ఆమెకు షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. దాంతో కిమ్స్ ఆస్పత్రికి చెందిన పేసింగ్, ఎలక్ట్రోఫిజియాలజీ విభాగం డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ బి హయగ్రీవరావు నేతృత్వంలోని బృందం ఈ మహిళను ప్రత్యేకమైన వ్యూహంతో కాపాడినట్లు ఆ వర్గాలు తెలిపాయి. గుండె ఎడమ జఠరికలో అదనపు బీట్లను అత్యంత కచ్చితంగా గుర్తించి, రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ పల్స్‌తో దాన్ని నయం చేశారు. రెండు గంటల పాటు చేసిన ఈ సుదీర్ఘ ప్రక్రియ తర్వాత ఇక ఫైబ్రిలేషన్ తీవ్రంగా లేదు, గుండె లయ కూడా సాధరణ స్థితికి చేరుకుంది.



సాంస్కృతిక కళా కేంద్రం త్యాగరాయ గాన సభ

- మాజీ స్పీకర్ మధుసూదనాచారి

ప్రజాశక్తి-కల్చరల్

ఏ ప్రాంతం నుంచి వచ్చిన కళాకారులకైనా తమ ప్రదర్శనలకు అనువైన వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ అని రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి ఎస్ మధుసూదనాచారి అన్నారు. గాన సభ సాంస్కృతిక కళా కేంద్రం రూపొందడంలో కళా కుటుంబం కృషి అభినందనీయని పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా దీక్షితులు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న గాన సభ పూర్వ అధ్యక్షుడు కళా దీక్షితులు జయంతి సందర్భంగా సౌత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కొమ్ము వెంకట రమణకు దీక్షితులు స్మారక పురస్కార ప్రదానోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని పురస్కారాన్ని బహూకరించి మాట్లాడారు. వెంకట రమణ శాస్త్రీయ కళలను ప్రోత్సాహిస్తున్నారని అభినందించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తమ తండ్రి కళా సుబ్బారావు సోదరుడు కళా దీక్షితులు గాన సభ అభివృద్ధికి చేసిన కృషిని వివరిస్తూ వారి బాటలో అధ్యక్షునిగా నడుస్తున్నానని తెలిపారు. వేదికపై జర్నలిస్టు శంకర నారాయణ, శ్రీనివాస్ గుప్తా, చిక్క రామ దాసు పాల్గొన్నారు. అనంతరం తులసి శిష్య బృందం కూచిపూడి నాట్య అంశాలు నర్తించారు.

అర్హులకు మరో 200 ఇళ్లు నిర్మిస్తాం

- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



ముఖ్యమంత్రి కెసిఆర్.. సంపదను పెంచుతూ పేదలకు పంచిపెడుతుంటే.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలను దోచి అదానీ, అంబానీలకు, బడా కార్పొరేట్లకు అందజేస్తోందని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మెదక్ జిల్లా రామాయంపేటలో రూ.20 కోట్లతో నిర్మించిన 304 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రూపాయి లంచం లేకుండా, కష్టం లేకుండా రూ.15 లక్షల విలువ చేసే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి అందజేస్తుందని తెలిపారు. ఇందుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంగణంలో రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇల్లు రానివారు బాధపడొద్దని, త్వరలో మరో 200 ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. సొంత స్థలం ఉన్న వారికి నెల రోజుల్లో ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు చేస్తామన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారన్నారు. దళిత వర్గాల కోసం దళిత బంధు, ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రామయంపేట అభివృద్ధి కోసం వీలైనంత త్వరగా మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మెన్ జితేందర్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, పంచాయత్ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, ఆర్‌డీఓ సాయి రామ్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

11న హలో విద్యార్థి- చలో హైదరాబాద్

- టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సమగ్ర న్యాయ విచారణ జరపాలి
- ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న హలో విద్యార్థి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్‌ఐ) రాష్ట్ర కమిటీలు ప్రకటించాయి. ఈ మేరకు ఆయా సంఘాల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, కోట రమేష్, టి నాగరాజు, ఆనగంటి వెంకటేశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11న విద్యార్థి, నిరుద్యోగుల మహాదీక్ష చేపడుతున్నామని తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించాలని, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. లీకేజీ వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు పరీక్షలు పూర్తయ్యేంత వరకు నెలకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని సూచించారు. ప్రశ్నాపత్రం లీకేజీ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీతో సంబంధం ఉన్న ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : డివైఎఫ్‌ఐ

పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డివైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్; కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లీకేజీలో బిజెపి నేతలు, కార్యకర్తల హస్తం ఉందనే ఆరోపణలొస్తున్నాయని తెలిపారు. రాజకీయ స్వప్రయోజనాల కోసం ఆ పార్టీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రశ్నాపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.